# నిరంకుశత్వాన్ని రూపుమాపే చెక్ లిస్టు

## The Checklist for Ending Tyranny

**Peter Ackerman and Hardy Merriman**

From the book: 'Is Authoritarianism Staging a Comeback?'
Editors: Matthew Burrows and Maria J. Stephan
The Atlantic Council, Washington, DC — 2015
Translation: March 2018

# TRANSLATOR'S NOTES

© 2014 Peter Ackerman and Hardy Merriman

# నిరంకుశత్వాన్ని రూపుమాపే చెక్ లిస్టు

## పీటర్ ఆకర్ మ్యాస్, హార్డీ మెర్రిమ్యాస్

భయంకరమైన యుద్ధాలు నేడు దేశాల మధ్య జరగడం లేదు. దేశాల్లోనే జరుగుతున్నాయి. అణిచివేతలకు గురైన ప్రజలపై నియంతలు చేస్తున్న యుద్ధాలివి. అణిచివేతకు గురైన ప్రజలకు రెండు మార్గాలుంటాయి. నిరంకుశత్వాన్ని సహిస్తూ, ఎప్పటికైనా కాస్త మెతగ్గా మారుతుందన్న ఆశతో బతకడం లేదా స్వేచ్ఛ కోసం సాయుధ తిరుగుబాటుకు పూనుకోవడం. ఇది పరిమిత ఆలోచనా ధోరణి. ప్రజాప్రతిఘటన ఉద్యమాలు (వీటిని కొన్ని సార్లు ప్రజాశక్తి ఉద్యమాలు గాను, అహింసాత్మక పోరాటాలుగాను పిలుస్తున్నారు) సాధారణంగా అందరు అనుకునే స్థాయి కన్నా చాలా తరచుగా చోటు చేసుకుంటున్నాయి. పద్దెనిమిదవ శతాబ్దం ప్రారంభంలో అంటే 1900 సంవత్సరం ప్రారంభం నుంచి చూసుకుంటే, సగటున ప్రతి సంవత్సరం నిరంకుశ పాలకులను సవాలు చేసే ప్రజా ఉద్యమం ఏదో ఒకటి జరుగుతూనే వస్తోంది[1]. ప్రజలు నాయకత్వం వహించే ఈ ఉద్యమాలు ప్రపంచంలో 1971 నుంచి  భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యం ఉన్న అనేక పోరాటాలకు, ప్రజాస్వామిక మార్పులకు దారితీశాయి[2]. అయినా విధానకర్తలు, మేధావులు, పాత్రికేయులు, ఇతర పరిశీలకులు సాధారణ ప్రజల ఈ సామర్థ్యాన్ని, అహింసాయుతంగా నియంతలను పడగొట్టే, హక్కులను సాధించుకునే ప్రజాశక్తిని తక్కువగానే అంచనా వేస్తూ వచ్చారు.

## విశ్లేషణల్లో కనిపించని వాస్తవం

టునిషియా, ఈజిప్టులలో 2011 తిరుగుబాటు, ఉక్రేయిన్ లో 2014 తిరుగుబాటు పరిశీలిస్తే, అట్టడుగు స్థాయి ప్రజాప్రతిఘటన ఎలాంటి దిగ్భ్రాంతికరమైన మార్పులు సాధిస్తుందో తెలుస్తుంది. ఈ తిరుగుబాటులు తలెత్తడాన్ని ఎవరూ గమనించనే లేదు. ఈ తిరుగుబాటుల ప్రత్యేక ఇదే. సెర్బియా (2000), జార్జియా (2003), ఉక్రయిన్

(మాథ్యుబర్రోస్ (గ్రంథకర్త), మారియాస్టెఫన్(ఎడిటర్)ల పుస్తకం "ఈజ్ అథారిటేరియనిజం స్టేజింగ్ ఏ కమ్ బ్యాక్", వాషింగ్టన్ డి.సి., ది అట్లాంటిక్ కౌన్సిల్, 2015లో ఈ అధ్యాయం ఉంది.)

(2004)లలో తిరుగుబాటు తలెత్తడాన్ని ఎవరూ గమనించనే లేకపోయారు. ఫిలిప్పిన్స్ లో నియంత ఫెర్డినాండ్ మార్కోస్ (1986), చీలీలో నియంత అగస్టో పినోషెట్ (1988), పోలెండ్ లో సోవియట్ వ్యవస్థ (1989), దక్షిణాఫ్రికాలో జాతివివక్ష వ్యవస్థ (1992) – వీటన్నింటిని కుప్పకూల్చడంలో అహింసాయుతమైన ప్రతిఘటనలే కీలకపాత్ర పోషిస్తాయని కొన్ని దశాబ్దాలు ముందు ఎవరూ ఊహించనైనా ఊహించలేదు.

ఈ ప్రతిఘటనలు ఇలాంటి ఇతర అహింసాత్మక ప్రతిఘటనలను వివరించడానికి అంతర్జాతీయ, ప్రాంతీయ నిపుణులు ప్రయత్నిస్తున్నారు. ఒక దేశంలో, ఒక కాలంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా ప్రజాప్రతిఘటనలు విజయవంతమయ్యాయని, ఇవి చారిత్రక పరిణామాల్లో మినహాయింపుల వంటివని భావించారు. ఎందుకంటే, ఇలాంటి ప్రతిఘటనల గతిశీలాన్ని ప్రతి ప్రతిఘటన విషయంలోను ప్రత్యేకంగా చూడ్డం జరిగిందే కాని సర్వసాధారణ వ్యూహాలుగా పరిగణించడం, విభిన్నవిధాలుగా అణిచివేతలకు పాల్పడుతున్న నియంతలకు వ్యతిరేకంగా పెల్లుబికిన ప్రజాశక్తిగా చూడడం జరగలేదు. ఇది విశ్లేషణల్లో కనిపించని వాస్తవం. అయితే ప్రపంచంలో నియంతలు ఈ వాస్తవాన్ని గమనించకుండా ఉండలేదు. ప్రజాఉద్యమాల శక్తిని వారు గుర్తించారు. తమ పాలనకు అతి పెద్ద ప్రమాదం ఇదేనని తెలుసుకున్నారు.

గత దశాబ్దంగా అహింసాయుత పోరాటాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజాస్వామిక మార్పులను కోరేవరు ప్రజా ఉద్యమాలు ఎందుకు జయప్రదమవుతున్నాయన్న విషయమై తమ అవగాహనను పెంచుకోవడం ఎంతో అవసరం. అహింసాయుత పోరాటాలు అనేక సందర్భాల్లో ఫలితాలు సాధిస్తాయి. ఎందుకంటే రెండు మౌలికమైన వాస్తవాలను అహింసాయుత పోరాటాలు ఉపయోగించుకుంటాయి. నిరంకుశ వ్యవస్థలు ఈ వాస్తవాలపైనే ఆధారపడి ఉంటాయి. అదేమంటే, నియంతలు అణిచివేసే ప్రజల్లో విస్తృతస్థాయిలో కనిపించే విధేయత, ఈ విధేయత ద్వారా నియంతలు తమ నియంత్రణను

కొనసాగిస్తారు. రెండవది, ఇలాంటి వ్యవస్థల్లో ప్రత ఒక్కరూ ఒకేవిధంగా విధేయత కలిగి ఉండరు.

## ప్రజాప్రతిఘటన ఎలా పనిచేస్తుంది?

ఈ రెండు వాస్తవాలపై ఆధారపడి ప్రజా ఉద్యమసారథులు ప్రజలను సమీకరిస్తారు. ఒక క్రమపద్ధతిలో ప్రజలు ఈ వ్యవస్థ పట్ల విధేయతకు దూరమై, అహింసాత్మక ఒత్తిడి పద్ధతులు పాటించేలా చేస్తారు. వివిధ ఎత్తుగడలు, అంటే స్ట్రయికులు, బాయ్ కాట్లు, ప్రజా ప్రదర్శనలు ఇలంటి ఇతర పద్ధతుల ద్వారా అణిచివేతల వ్యవస్థను కల్లోలానికి గురిచేసి తమ హక్కులు, స్వేచ్ఛలు, న్యాయాన్ని సాధించుకునే ప్రయత్నాలు చేస్తారు. ప్రజా ప్రతిఘటనలో ప్రజలు పాలుపంచుకోవడం పెరిగి, విభిన్న రూపాల్లో విస్తరించినప్పుడు వ్యవస్థ లో సాధారణ స్థితిని సాధించడానికి ప్రతిఘటన యోధులపై అణిచివేత ఎంతమాత్రమూ చాలదు. ఈ పరిస్థితుల్లో అణిచివేత చర్యలు బెడిసికొడతాయి.

ఈ ప్రతిఘటన కొనసాగుతూ, వ్యవస్థ కుదుపులకు గురైనప్పుడు, ప్రభుత్వంలోను ఇతర సంస్థల్లో (పోలీసు, సైన్యం, మీడియా, , బ్యూరోక్రసి, ఆర్థిక, రాజకీయ విభాగాల్లో) అసమ్మతి పుట్టుకొస్తుంది. అది రాజ్యాధికారానికి సవాలవుతుంది. దీనివల్ల పార్టీ ఫిరాయింపులు పెరుగుతాయి. ఫిరాయింపులు ఎక్కువైనప్పుడు, నిరంకుశత్వం తన అధికారానికి ఉపయోగించుకునే కీలకమైన సామర్థ్యాలు, అంటే భౌతిక వనరులపై, మానవవనరులపై, ప్రజా నేపుణ్యాలపై, ప్రజల జ్ఞానంపై, సమాచారంపై అదుపును కోల్పోతుంది. ఆంక్షలు విధించే నియంత్రణ కోల్పోతుంది. అదేశాలను అమలు చేయడానికి పనిచేసే యంత్రంగమేదీ చేతులో ఉండని స్థితిలో చివరకు నియంతల వద్ద మరో ప్రత్యామ్నాయమేదీ ఉండదు. నిరంతరంగా కొనసాగే ప్రజాప్రతిఘటన వల్ల చివరకు తమ పదవిని వదులుకోక తప్పదు. ఫలితంగా చాలా సందర్భాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటాయి.

(మాథ్యుబర్రోస్ (గ్రంథకర్త), మారియాస్టెఫన్(ఎడిటర్)ల పుస్తకం ''ఈజ్ అథారిటేరియనిజం స్టేజింగ్ ఏ కమ్ బ్యాక్'',

వాషింగ్టన్ డి.సి., ది అట్లాంటిక్ కౌన్సిల్, 2015లో ఈ అధ్యాయం ఉంది.)

© 2014 Peter Ackerman and Hardy Merriman

# నైపుణ్యాలు, పరిస్థితులు

ప్రజా ప్రతిఘటనలు, వాటి ప్రభావం పెరుగుతున్న కాలంలో ఈ ప్రతిఘటనల ఫలితాలపై ప్రభావం వేసే అంశాలేవన్నది పరిశీలించడం అవసరం. పోరాటం ప్రారంభమానికి ముందున్న పరిస్థితుల వల్ల ప్రతిఘటన విజయం సాధిస్తుందా లేక నియంత విజయం సాధిస్తాడా అన్నది ఆధారపడి ఉంటుందా? లేక పోరాటంలో వ్యూహాత్మక ఎత్తుగడలు, నైపుణ్యాల వల్ల విజయాలు లభిస్తాయా?

ఇంటర్నేషనల్ సెంటర్ ఆన్ నాన్ వయొలెంట్ కాన్ ఫ్లిక్ట్ (మేము ఇందులో భాగంగా ఉన్నాము) చేపట్టిన కార్యక్రమాల్లో ముఖ్యమైన అంశం నైపుణ్యాలనేవి, పరిస్థితుల కన్నా ఎక్కువ కీలకమైనవి. ప్రజా ఉద్యమాల దశ దిశను నిర్దేశించడంలో ఇవే ముఖ్యమైనవి. నియంతలు బలప్రయోగంతో అణిచేయాలని చూస్తారు, కాబట్టి నైపుణ్యాలకు అధిక ప్రాముఖ్యమివ్వడాన్ని చాల మంది విమర్శించడం కూడా జరుగుతోంది. అహింసాయుత ప్రతిఘటన అనేది కాస్త మెతగ్గా వ్యవహరించే నియంతలపై మాత్రమే పనిచేస్తుందని కూడా అంటారు. కాని దక్షిణాఫ్రికాలో జాతివివక్ష వ్యవస్థ, చీలిలోని పినోషెట్, ఫిలిప్పిన్స్ లోని మార్కోస్, పోలెండ్ లోని కమ్యునిస్టు వ్యవస్థ, ఇవే కాదు ఇటీవలి ఉదాహరణలు ఈజిప్టులో హోస్నీ ముబారక్, ట్యునిషియాలో బిన్ అలీ వీళ్ళందరి ఓటమిని ఇలా విమర్శించేవారు మరిచిపోతుంటారు. ఈ నియంతలెవ్వరు కూడా మెతగ్గా వ్యవహరించిన వారు కాదు. బలప్రయోగానికి, హింసాత్మక అణిచివేతలకు వెనుదీసిన వారు కాదు.

పైన ప్రస్తావించిన నిరంకుశ వ్యవస్థను విశ్లేషణాత్మకంగా చూసినా నైపుణ్యాలే ముఖ్యమన్నది అర్థమవుతుంది. ఫ్రీడమ్ హౌస్ సంస్థ 2008లో జారీ చేసిన ఒక అధ్యయన నివేదిక ఇక్కడ ప్రస్తావించదగింది. ఆ అధ్యయనంలో 1975 నుంచి 2006 వరకు 64 విభిన్న విధాల నిరంకుశ ప్రభుత్వాలు కుప్పకూలడంలో ప్రజాఉద్యమాల నిర్మాణాత్మక

(మాథ్యుబర్రోస్ (గ్రంథకర్త), మారియాస్టెఫన్(ఎడిటర్)ల పుస్తకం ”ఈజ్ అథారిటేరియనిజం స్టేజింగ్ ఏ కమ్ బ్యాక్“, వాషింగ్టన్ డి.సి., ది అట్లాంటిక్ కౌన్సిల్, 2015లో ఈ అధ్యాయం ఉంది.)

ప్రభావాన్ని పరిశీలించారు. ఆ నివేదిక ముగింపులో పేర్కొన్న మాటలు ఇక్కడ గమనార్హమైనవి:

”ప్రజా ప్రతిఘటనోద్యమాల జయాపజయాలపై రాజకీయ కారణాలు, పరిస్థితుల ప్రమేయమూ, ప్రభావమే ఏదీ ఈ అధ్యయనంలో కనిపించలేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో, సంపన్న సమాజాల్లో ప్రజా ఉద్యమాలు ఎంత విజయవంతంగా నడుస్తాయో వెనుబడిన దేశాల్లో, పేద సమాజాల్లో కూడా అంతే విజయవంతంగా నడుస్తాయి. ప్రజా ప్రతిఘటన తలెత్తడానికి జాతిపరమైన, మతపరమైన ధృవీకరణ ప్రభావం కూడా ఈ అధ్యయనంలో కనిపించలేదు. ప్రజాప్రతిఘటనలు విస్తృత మద్దతు సాధించడానికి వ్యవస్థ స్వభావం ఎలాంటిదన్న అంశానికి కూడా ఎలాంటి ప్రమేయమూ కనిపించలేదు.“[3]

ప్రభుత్వ కేంద్రీకరణ అనే ఒకే ఒక్క అంశం ప్రజాప్రతిఘటనలు తలెత్తడానికి, విజయం సాధించడానికి ముఖ్యమైన అంశంగా ఈ అధ్యయనంలో తెలియవచ్చింది. ఈ విషయమై నివేదికలో ఇలా రాశారు:

”పెద్దస్థాయిలో కేంద్రీకరణ జరగడం వల్ల వ్యవస్థ అధికారాన్ని సవాలు చేసే బలమైన ప్రజాప్రతిఘటన తలెత్తడానికి కారణమవుతోందని అధ్యయనంలో తెలిసింది. అలాగే, ప్రభుత్వాధికారం ఎంతగా వికేంద్రీకరణ చెందుతుందో ప్రజా ప్రతిఘటన తలెత్తే అవకాశాలు అంతగా సన్నగిల్లుతాయి.“ [4]

ఆ విధంగా చూస్తే, ఈ అధ్యయనంలో ప్రజాప్రతిఘటన ఉద్యమాలపై ప్రభావం వేసే పరిస్థితుల్లో ఒక కారణాన్ని కనిపెట్టింది. ఈ ఒక్కటి తప్ప ఈ అధ్యయనంలో తెలిసిన నిజాలేవీ ప్రజాప్రతిఘటనల జయాపజయాలను కాలిక పరిస్థితులు నిర్దేశిస్తాయన్న వాదనను ఖండించాయి.

(మాథ్యుబర్రోస్ (గ్రంథకర్త), మారియాస్టెఫన్(ఎడిటర్)ల పుస్తకం ”ఈజ్ అథారిటేరియనిజం స్టేజింగ్ ఏ కమ్ బ్యాక్“, వాషింగ్టన్ డి.సి., ది అట్లాంటిక్ కౌన్సిల్, 2015లో ఈ అధ్యాయం ఉంది.)

"పై సివిల్ రెసిస్టెన్స్ వర్క్ : ది స్ట్రాటజిక్ లాజిక్ ఆఫ్ నాన్ వయలెంట్ కాన్ ఫ్లిక్ట్" 2011లో వచ్చిన అవార్డు పొందిన పుస్తకం. ఎరికా చెనోవిత్, మారియా స్టిఫెన్ రాసిన ఈ పుస్తకంలో చాలా కష్టపడి 323 హింసాత్మక, అహింసాత్మక పోరాటాలను చర్చించారు. 1900 నుంచి 2006 మధ్యకాలంలో వివిధ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నడిచిన పోరాటాలివి[5] అహింసాయుతమైన పోరాటాలు 53శాతం విజయాలు సాధిస్తే, హింసాత్మక పోరాటాలు కేవలం 26శాతం మాత్రమే విజయాలు సాధించాయని గ్రంథకర్తలు రుజువు చేశారు[6]. రాజ్యహింస, అణిచివేత తదితర అంశాలు ప్రజా ప్రతిఘటన విజయావకాశాలపై ప్రభావం వేయవచ్చు, కాని అందరూ అనుకునేంత ప్రభావం కాదు, హింసాత్మక అణిచివేత విజయావకాశాలపై వేసే ప్రభావం 35 శాతమే అని తేలింది. అయితే ప్రజాప్రతిఘటనల విజయావకాశాలపై కాలీక పరిస్థితుల ప్రభావం ఏమీ ఉండదని గ్రంథకర్తలు పేర్కొన్నారు[7]. తాము పరిశోధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత "కాలీక పరిస్థితులే ప్రజా ఉద్యమాల జయాపజయాలపై ప్రభావం వేస్తాయని చాలా మంది భావిస్తారు. కాని ఆయా పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రజా ప్రతిఘటనలు చాలా సందర్భాల్లో విజయాలు సాధించాయని చెప్పే సాక్ష్యాలు ఉన్నాయి."[8]

ప్రజాప్రతిఘటనలకు సంబంధించి సంప్రదాయిక ఆలోచనల్లోని పొరబాట్లను ఈ అధ్యయనాలు ఎత్తి చూపాయి. నైపుణ్యాలు, వ్యూహాత్మక ఎత్తుగడలు సాధారణంగా ప్రజా ఉద్యమాల జయాపజయాలను ప్రభావితం చేస్తాయి. నిరంకుశత్వాన్ని వ్యతిరేకించే ఉద్యమకారుల మొదటి వ్యూహం పోరాటం ఎలా ఉండాలన్నదే అన్నది గమనిస్తే నైపుణ్యాలు వ్యూహాత్మక ఎత్తుగడలే ఉద్యమాల జయాపజయాలను నిర్దేశిస్తాయన్నది ఆశ్చర్యమనిపించదు. జయాపజయాలన్నవి నిరంకుశ రాజ్యాధికారంపై ప్రజలు ఎలా పోరాడాలన్న వ్యూహాత్మక ఎత్తుగడల కన్నా బాహ్య పరిస్థితులపై ఎక్కువ ఆధారపడి ఉన్నట్లయితే వివిధ పోరాటాల్లో, అహింసాయుత పోరాటాల్లో, హింసాత్మక పోరాటాల్లో ఫలితాలు ఒకేలా ఉండాలి. కాని అలా లేవు. ఇంతకు ముందు చెప్పుకున్నట్లు 1900

నుంచి 2006 వరకు జరిగిన పోరాటాల్లో అహింసాయుత ప్రజా ప్రతిఘటనలు రెట్టింపు సంఖ్యలో విజయాలు సాధించాయి. ఇటీవలి పోరాటాలను కూడా లెక్కలోకి తీసుకున్నప్పటికీ ఇదే పరిస్థితి కనబడుతుంది[9]. ప్రజాప్రతిఘటనల్లో గెలవగలిగే పోరాటాలనే ఉద్యమకారులు ఎంచుకున్నారని కొందరు వాదించవచ్చు. కాని పైన పేర్కొన్న గ్రంథకర్తలు చెనోవిత్, స్టిఫాన్ లు ఈ వాదనను కూడా ఖండించారు. ”అహింసాయుత ప్రజా ప్రతిఘటనలు దాదాపు అన్నీ నిరంకుశ వ్యవస్థల్లోనే తలెత్తాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుత ప్రదర్శనపై కూడా తీవ్రమైన రాజ్యహింస విరుచుకుపడే వ్యవస్థల్లోనే తలెత్తాయి.“[10]

నోబుల్ బహుమతి గ్రహీత అయిన ఆర్థికవేత్త థామస్ షెల్లింగ్ 50 సంవత్సరాల క్రితం తన పుస్తకం ”సివిలియన్ రెసిస్టెన్స్ యాజ్ ఏ నేషనల్ డిఫెన్స్ : నాన్ వయలెంట్ యాక్షన్ ఎగనిస్ట్ అగ్రెషన్“లో రాసిన పంక్తులు ఇప్పుడు కూడా ఎంతో ప్రాసంగికత కలిగి ఉన్నాయి.

> ”నియంతృత్వం, అందులో ప్రజలు ఒకరికొకరు ప్రత్యర్థులు, ముఖాముఖిగా ఉంటారు. నియంత కావాలనుకున్న చాలా పనులు జరక్కుండ ప్రజలు చేయగలరు. అలా చేయగలరు – ఎలాగంటే, క్రమశిక్షణాత్మకంగా వ్యవస్థీకృతమైన ప్రజాసహకారం సాధించగలిగితే అలా చేయగలరు. ప్రతిగా నియంత ప్రజలకు ఏదీ దొరక్కుండా చేయగలడు. తన చేతుల్లో ఉన్న అధికారాన్ని ఉపయోగించి బలప్రయోగం చేయగలడు. ఇది ఒక బేరసారాల వ్యవహారం వంటిది. ఏ పక్షం ఎక్కువగా క్రమశిక్షణతో, వ్యవస్థీకృతంగా ఉంటుందో ప్రత్యర్థి పక్షానికి అంతగా అవకాశాలు నిరాకరిస్తుంది. ఇందులో ఎవరు గెలుపు సాధిస్తారన్నది చూడాల్సి ఉంటుంది.“[11]

షెల్లింగ్ ప్రకారం నియంతల ఎత్తుగడలకు కాని, ప్రజా ఉద్యమకారుల ఎత్తుగడలకు కాని చెల్లించుకోవలసిన మూల్యమూ ఉంటుంది, లభించే ప్రయోజనాలు కూడా ఉంటాయి. అయితే ఎవరు ఈ మూల్యాన్ని, ప్రయోజనాలను తన వారందరిలోను సమర్థవంతంగా పంపిణీ చేయగలరో వారే గెలుస్తారు. సమర్థుడైన ప్రజా ఉద్యమకారుడు వ్యవస్థ

కుదుపులకు గురయ్యేలా చేస్తాడు. ఆ విధంగా ఫిరాయింపులు ఎక్కువయ్యేలా చేస్తాడు. చిన్న చిన్న కుదుపులతో పెద్దస్థాయిలో ఫిరాయింపులు సాధ్యమయ్యేలా పథకాలు వేస్తాడు. నియంత సమర్థుడైతే తన పట్ల ప్రజల విధేయత చెక్కుచెదరకుండా చూసుకుంటాడు. సాధారణంగా ఇది బలప్రయోగం ద్వారా, హింసాకాండ ద్వారా సాధించాలనుకుంటాడు. తక్కువ హింసాకాండతో ఎక్కువ స్థాయిలో విధేయత సాధించాలనుకుంటాడు. ఫిరాయింపులు ఏ స్థాయిలో ఉన్నాయి, విధేయత ఏ స్థాయిలో ఉందన్న విషయంపై ఎవరు గెలుస్తారన్నది ఆధారపడి ఉంటుంది.

## చెక్ లిస్ట్

నైపుణ్యాలు, వ్యూహాత్మక ఎత్తుగడలే ప్రజా ప్రతిఘటనల ఫలితాలపై అధిక ప్రభావం వేస్తున్నాయి కాబట్టి, మనం వివిధ ప్రజా ఉద్యమాల్లో సాధారణంగా కనిపించే నైపుణ్యాలు, సామర్థ్యాలు, ఎంపికలను గుర్తించి విజయానికి సూత్రాలుగా భావించవచ్చు. ఒక ఉద్యమానికి సంబంధించిన అనేక కోణాలను విశ్లేషించవచ్చు. వివిధ అంశాలను పరిశీలించిన తర్వాత మనకు జయప్రదమైన ప్రజా ఉద్యమాలకు సంబంధించి మూడు కీలకమైన సామర్థ్యాలు కనిపిస్తాయి.

1. ప్రజలను సమైక్యపరచడం
2. కార్యనిర్వాహక పథకరచన
3. అహింసాయుత క్రమశిక్షణ

ఈ సామర్థ్యాలు ప్రజా ప్రతిఘటనోద్యమంలో ఉంటే ఆ ఉద్యమంలో మూడు బలమైన ధోరణులు కనిపిస్తాయి. ఉద్యమ విజయంపై ఈ ధోరణుల ప్రభావం కూడా బలంగా ఉంటుంది.

© 2014 Peter Ackerman and Hardy Merriman

1. ప్రజా ప్రతిఘటనలో పాల్గొనే ప్రజల సంఖ్య పెరగడం
2. అణిచివతే ప్రభావం తగ్గడం, అణిచివేత బెడిసికొట్టడం
3. ఉద్యమ ప్రత్యర్థి శిబిరం నుంచి ఫిరాయింపులు ఎక్కువ కావడం

కాబట్టి, ఈ విషయమై చెక్ లిస్టు ప్రయోజనాల్లో ఒకటేమిటంటే, సాధారణంగా పోరాటాల్లో చోటు చేసుకునే ఉదాసీనతను దూరం చేయడానికి ఉపయోగపడుతుంది. ప్రజా ప్రతిఘటనల్లో ఎదురయ్యే అతిపెద్ద సవాళ్ళలో సంక్లిష్టత కూడా ఒకటి. పోరాట ఉధృతిలో నిర్ణయాలు తీసుకోడానికి ఏ అంశాలు ముఖ్యమైనవన్నది గుర్తించడం కష్టమైపోతుంది. ఒక కార్యకర్త లేదా బయటి పరిశీలకుడు ఉద్యమం తీరుతెన్నులను మదింపు చేసేదయితే, పైన చెప్పిన చెక్ లిస్టులోని మూడు సామర్థ్యాలు ఉన్నాయా లేదా అలాగే మూడు ధోరణలు ఉన్నాయా లేదా అన్నది గమనించడం ద్వారా ఉద్యమం దశ దిశను, బలాలు, బలహీనతలు మదింపు చేయడానికి చాలా ఉపయోగపడుతుంది.

ఈ చెక్ లిస్టును మరికాస్త వివరంగా చూద్దాం:

## 1 . ప్రజల్లో సమైక్యత సాధించే సామర్థ్యం:

నియంతలు విభజించు పాలించు విధానాన్ని అమలు చేస్తుంటారు. కాబట్టి వారిని సవాలు చేసేవారు సమైక్యత సాధించడంలో నేర్పరులై ఉండాలి. ప్రజల్లో సమైక్యత సాధించడం అనేది బహుముఖీయనం. అందులో అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రజా ప్రతిఘటనల్లో అందరిని కలుపుకుంటూ అందరిలో ఉమ్మడి ఆశయాన్ని జనించేలా చేయడం. ఇది సాధించాలంటే ఉద్యమనేతలకు తాము సమీకరించాలనుకుంటున్న ప్రజల బాధలు, కష్టాలు, ఆకాంక్షలు, సంస్కృతి, విలువలు గురించి పూర్తి అవగాహన ఉండాలి. ఈ అవగాహన ద్వారా మాత్రమే ఉమ్మడి ఆశయాన్ని ముందుకు తీసుకురాగలరు. దాని గురించి ప్రజలకు చెప్పగలరు. అప్పుడే అది పెద్దస్థాయిలో ప్రజలను ఆకర్షిస్తుంది. ప్రజలను సమీకరించడం

సాధ్యమవుతుంది. ప్రజలపై బలమైన ముద్ర వేసే ఆశయం ప్రజల వ్యక్తిగత అనుభవాలు, అనుభూతులను ప్రతిబింబించేలా ఉంటుంది. వారంతా పాల్గొనేలే ప్రోత్సహించేదై ఉంటుంది.

ప్రజల్లో సమైక్యత సాధించడానికి మరో ముఖ్యమైన అంశమేమంటే బలమైన, సముచితమైన నాయకత్వం, సంస్థాగత నిర్మాణం ఉండడం. ఉద్యమాల్లో ప్రజలు రావడం అనేది స్వచ్ఛందంగా జరుగుతుంది. అందువల్ల నాయకులకు ఉద్యమంలో సమీకరించబడిన ప్రజలపై అధికారిక మైన నియంత్రణ ఏదీ ఉండదు. అంటే ఒక ఉద్యమంలో తీసుకున్న నిర్ణయాలు, నిర్ణయాలపై అమలు అనేవి ఉద్యమంలో ఉన్న ప్రజలంతా సముచితమైనవిగా భావించేలా ఉండాలి. ఈ పని చేయడానికి ప్రతి ఉద్యమం తనదైన పద్ధతిలో ప్రయత్నిస్తుంది. కొన్ని ఉద్యమాలు ఖచ్చితమైన అధికారక్రమం ఉంటుంది. కొన్ని ఉద్యమాల్లో అధికార వికేంద్రీకరణ ఉంటుంది. కొన్నింటిలో ఈ రెంటి మిశ్రమ వ్యవస్థ కనిపిస్తుంది. ఒక ఉద్యమంలో సంస్థాగత నిర్మాణం, నాయకత్వం ఎలా ఉన్నప్పటికీ ఉద్యమాల్లో నాయకత్వాలు విభిన్నవిధాలుగా కనిపిస్తాయి. వాటన్నింటి మధ్య సమన్వయం సమైక్యతకు ముఖ్యం. జాతీయస్థాయిలో చరిష్మా నాయకుడికి కాని, నామమాత్రపు పదవిలో ఉన్న నాయకుడికి కాని క్రింది స్థాయిలో అనేకమంది స్థానిక నాయకులు, కూటములు కట్టడానికి, చర్చలు జరపడానికి, వివిధ వర్గాల మధ్య ఉమ్మడి ప్రయోజనాల గురించి మాట్లాడడానికి అత్యంత సమర్థులైన దిగువశ్రేణి నాయకులు ఉంటారు. ఇలా విభిన్న హోదాల్లో ఉన్న ఈ క్రిందిస్థాయి నాయకులు, స్థానిక నాయకులు కాని జాతీయస్థాయిలో పనిచేసే నాయకులు కాని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో, వివిధ ప్రజాసమూహాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పనిచేస్తుంటారు. ఈ నాయకుల సామర్థ్యం, నైపుణ్యాలు కలిసి పనిచేయడం అనేది దీర్ఘకాలికంగా సమైక్యతను కాపాడుతుంది.

ప్రజా ప్రతిఘటనల్లో సమైక్యతకు సంబంధించి ఈ రెండు కోణాలు కూడా మనకు 1980 దశకంలో దక్షిణాఫ్రికాలోని జాతివివక్ష వ్యతిరేక ఉద్యమంలో చూడవచ్చు. ఆ దశాబ్దకాలంలో వందలాది స్థానిక సపోర్టు గ్రూపులు పుట్టుకువచ్చాయి. పురపాలన సౌకర్యాలకు

© 2014 Peter Ackerman and Hardy Merriman

సంబంధించి తాగునీటి వసతి, పౌరసేవలను డిమాండ్ చేయడంతో పాటు జాతివివక్షను రూపుమాపే ఉమ్మడి ఆశయంతో ఒక్కటయ్యాయి. ఆ విధంగా ఈ విషయమై జాతీయఏకాభిప్రాయాన్ని సాధించడానికి ప్రయత్నించాయి. ఈ పౌరసంఘాలన్నీ కలిసి యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ పేరుతో ఒక్కటయ్యాయి. వికేంద్రీకరణ ఎత్తుగడలను సమర్థవంతంగా అమలు చేసే స్థానిక నేతలు, అంటే వస్తుబహిష్కరణ వంటి చర్యలతో స్థానిక సమస్యలపై పోరాడారు. మరోవైపు జాతీయనాయకత్వంతో విశాల ప్రయోజనాల విషయంలో మాట్లాడుతూ సహకరించడం కొనసాగించారు.

## 2 . కార్యనిర్వాహక పథకరచన

ప్రజా ప్రతిఘటన పోరాటం అన్నది అనుకున్నంత సరళమైనది కాదు. చాలా సంక్లిష్టమైనది. ప్రజా ప్రతిఘటన అనగానే మనకు నిరసన ప్రదర్శనలు, ధర్నాలు మాత్రమే గుర్తొస్తాయి. ప్రజా ప్రతిఘటన పోరాటాల్లో ఇవి ఒక భాగం మాత్రమే. అలాంటి వందలాది పోరాట పద్ధతులు ఉన్నాయి. ఎలాంటి పద్ధతి పాటించాలన్నది సమర్థవంతంగా ముందుకు సాగుతున్న ఉద్యమం జాగ్రత్తగా ఎంచుకుంటుంది. ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎవరి ద్వారా జరగాలన్నది ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. లక్ష్యమేమిటి? ఏ ఏ పద్ధతుల క్రమం పాటించాలన్నది స్పష్టమైన అవగాహనతో పనిచేస్తారు.

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధనం అన్నది వివరణాత్మక విశ్లేషణ ఆధారంగా చేసే పథకరచనలో ఉంటాయి. ఉద్యమం బలాబలాలు, ప్రత్యర్థి బలాబలాల అవగాహనతో తీసుకునే నిర్ణయాలివి. అవకాశాలు, ప్రమాదాలు అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని తీసుకునే నిర్ణయాలివి. అంతేకాదు, తటస్థ శక్తులు, ఏ పక్షానికి మద్దతివ్వని పక్షాలు (అంతర్జాతీయ సమాజంతో సహా), పోరాటంపై ప్రభావం వేసే ఈ పోరాటవాతావరణం గురించిన అంచనా కూడా చాలా అవసరమవుతుంది. ఈ సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా ఉద్యమం సమర్థవంతంగా స్వల్పకాలిక, మధ్యస్థ కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుంటుంది.

అందుకు అనుగుణమైన కార్యనిర్వాహక పథకాలు వేసుకుంటుంది. ఈ పథకాలు క్షేత్రస్థాయిలో సంఘటనలకు ప్రతిస్పందనగా అవసరమైన మార్పులకు గురవుతాయి. ఏ పథకమైనా ఇది సహజమే. పథక రచన ప్రక్రియ, పథకరచనలో మనస్తత్వం అనేవి పథకరచన కన్నా చాలా ముఖ్యమైనవి. ఉద్యమంలో భాగస్వాములకు సంబంధించి వీటి ప్రాముఖ్యం చాలా ఉంటుంది.

పథకరచన స్థాయిలో మనకు పోరాటానికి సంబంధించి నైపుణ్యాలు, సామర్థ్యాలు, పరిస్థితులను మదింపు చేసుకోవలసి వస్తుంది. ఉద్యమానికి ఎదురయ్యే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా, ప్రతికూలంగా ఉన్నాయా అనే సమీక్ష కార్యనిర్వాహక పథకరచనలో మౌలికమైనది. ఆ తర్వాత ఉద్యమం నైపుణ్యాలు సామర్థ్యాలను ఉపయోగిస్తూ అనుకూల పరిస్థితులను వాడుకునేవిధంగానూ, ప్రతికూల పరిస్థితులను అధిగమించేవిధంగా, వాటిని మార్చేవిధంగా పథకరచన చేస్తుంది.

కార్యనిర్వాహక పథకరచనకు సంబంధించి స్పష్టమైన ఉదాహరణ మనకు 1980 నాటి పోలెండ్ ఉద్యమంలో కనిపిస్తుంది. కార్మికులు తమ బలాబలాల అవగాహనతో శక్తివంతమైన, రాజకీయంగా ఆచరణాత్మకమైన డిమాండ్, అంటే స్వతంత్ర ట్రేడ్ యూనియన్ డిమాండ్ ముందు పెట్టారు. అప్పటికి తాము సాధించలేని లక్ష్యం, కమ్యునిస్టు పాలనకు చరమగీతం పాడాలన్న లక్ష్యాన్ని డిమాండుగా పెట్టకుండా సంయమనాన్ని, సహనాన్ని పాటించారు. ప్రత్యర్థి ఆర్థిక బలహీనతలను, ఔచితీరాహిత్యాన్ని వాడుకుంటూ వివిధ కార్మిక సముదాయాలను సంఘటిత పరచడం, సంఘీభావం సాధించడం ద్వారా బలం పుంజుకున్నారు. పని ప్రదేశాలను ఆక్రమించుకోవడం ద్వారా దెబ్బతీశారు (పనిప్రదేశాలను బహిష్కరించడం చేయలేదు. అంతకు ముందు సంవత్సరాల్లో అలా అలా చేసి తీవ్రమైన అణిచివేతకు గురయ్యారు).

కార్మికులు ప్రత్యామ్నాయ సంస్థలపై ఆధారపడడం, ముఖ్యంగా అంతకు ముందు దశాబ్దాలలో విభిన్న పట్టణాల మధ్య సమాచార పంపిణీకి ఏర్పడిన ప్రింటింగ్ ప్రెస్సులు,

© 2014 Peter Ackerman and Hardy Merriman

స్వతంత్ర పత్రికలపై ఆధారపడడం ద్వారా దీన్ని సాధించుకున్నారు. ఒక వ్యూహాత్మక ఆశయాన్ని ఎంచుకోవడం, ఒక సాధించగలిగిన లక్ష్యాన్ని పెట్టుకోవడం, తగిన ఎత్తుగడలు (అంటే పనిప్రదేశాలను ఆక్రమించుకోవడం, ప్రత్యామ్నాయ సంస్థలను వాడుకోవడం) ఇవన్నీ ఉద్యమకారుల సామర్థ్యానికి మించినవి కావు. సంఘీభావ ఉద్యమం సమర్థవంతంగా పోరాట వాతావరణాన్ని కొనసాగించింది. ప్రతికూల పరిస్థితులు అధిగమించేలా చేసింది. చివరకు ప్రజాస్వామిక పోలెండ్ దేశం అనే తుది లక్ష్యం సాధించే వాతావరణం ఏర్పడేలా చేసింది. 1989లో పోలెండ్ ప్రజాస్వామిక దేశంగా మారింది.[12]

## 3 . అహింసాయుత క్రమశిక్షణ

అహింసాయుత క్రమశిక్షణ కొనసాగించడం – అంటే రెచ్చగొట్టే వాతావరణంలోను, కవ్వింపు పరిస్థితుల్లోను ఉద్యమకారులు అహింసాయుతంగా కొనసాగే సామర్థ్యం – అనేది ప్రజా ప్రతిఘటనల గతిశీలతకు కీలకమైనది. అహింసాయుత క్రమశిక్షణ ద్వారా ఉద్యమాలు ప్రజలను పెద్ద సంఖ్యలో సమీకరించగలవు. ప్రత్యర్థికి అణిచివేతల మూల్యం ఎక్కువ చెల్లించేలా చేయగలరు. అణిచివేత చర్యలు బెడిసికొట్టే వాతావరణం ఏర్పడే అవకాశాలు పెంచగలరు. ప్రత్యర్థి శిబిరంలోని కీలకమైన మద్దతుదారులు ఫిరాయించేలా చేయగలరు. చెనోవిత్, స్టెఫాన్ ఇద్దరు చేసిన పరిశోధనలో తెలిసిన విషయమేమంటే, ఈ ప్రయోజనాలు అహింసాయుత ప్రతిఘటనకు, హింసాత్మక పోరాటాలకు మధ్య జయాపజయాల తేడాను మరింత పెంచుతున్నాయి.[13]

అహింసాయుత క్రమశిక్షణను సాధించాలంటే, ప్రజా ప్రతిఘటన అనేదే ఫలితాలు సాధించే గొప్ప మార్గమన్న అచంచల విశ్వాసం ఉద్యమంలో ఉండాలి. ప్రజా ప్రతిఘటన ఎలా పనిచేస్తుంది? చారిత్రక రికార్డు గురించిన సమాచారం కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ఒక సమర్థవంతమైన వ్యూహం క్రమంగా ఒకదాని తర్వాత మరొక గెలుపు సాధిస్తూ ప్రజా ప్రతిఘటన ఫలితాలు సాధిస్తుందన్నది రుజువు చేస్తుంది. ఉద్యమాలు అహింసాయుత

క్రమశిక్షణను ఒక సంస్కృతిగా, ఒక విలువగా అమలు చేయడం ద్వారా కూడా సాధిస్తాయి. ఉదాహరణకు సెర్బియాలో ఓట్పార్ ఉద్యమం స్లోబోడన్ మిలోసెవిక్ ప్రభుత్వాన్ని కూలదోసింది. ఈ ఉద్యమం ఒక పద్ధతి ప్రకారం కొత్తగా ఉద్యమంలోకి వచ్చినవారికి శిక్షణ ఇస్తూ, ప్రజా ప్రతిఘటన ఎలా పనిచేస్తుందో అవగాహన కల్పిస్తూ, అహింసాయుతంగా కొనసాగడం ఎందుకు అవసరమో అవగాహన కల్పిస్తూ నడిచింది.

ఈ ప్రయత్నాలకు గాను ఉద్యమం నైతికపాఠాలను బోధించవలసిన అవసరం లేదు. అహింసాయుత క్రమశిక్షణ వల్ల లభించే ఆచరణాత్మక ప్రయోజనాలను ప్రజలే ఒకరికొకరు తెలియజేస్తారు. ప్రజా ప్రతిఘటనలో అసహనం, అత్మస్థయిర్యం లోపించినప్పుడు, హింసాత్మకంగా మారే పరిస్థితులు ఉద్యమానికి తీవ్రనష్టం కలిగించే ప్రమాదం ఉన్నప్పుడు ఇటీవలి ఉదాహరణ సెర్బియా వంటి ఉదాహరణలను గుర్తు చేసుకోవడం ద్వారా ప్రజలు ఒకరినొకరు అహింసాయుత క్రమశిక్షణకు కట్టుబడే వాతావరణాన్ని ఏర్పరచాలి.

## 4 . ఉద్యమంలో ప్రజాభాగస్వామ్యం పెరగడం

ప్రజలు పెద్ద సంఖ్యలో పాలుపంచుకోవడం అన్నది ప్రజా ప్రతిఘటన విజయం సాధించడానికి అత్యంత కీలకమైన అంశం[14]. ఎంత ఎక్కువ మంది నిరంకుశ వ్యవస్థ పట్ల విధేయతను వదిలి, అలాంటి వ్యవస్థకు మద్దతివ్వడం మానుకుంటారో అంతగా నిరంకుశత్వ వ్యవస్థ బలహీనమవుతుంది. రాజ్యాధికారాన్ని తమ చేతుల్లో ఉంచుకోడానికి చేసే ప్రయత్నాలకు నిరంకుశ వ్యవస్థ చెల్లించే మూల్యం కూడా పెరుగుతుంది. అంతేకాదు, ఉద్యమంలో పాల్గొనే ప్రజల సంఖ్య పెరిగిన కొద్దీ, రాజ్యం అమలు చేసే అణిచివేత బెడిసికొట్టే అవకాశాలు పెరుగుతాయి. ప్రజలు ఎంత ఎక్కువ సంఖ్యలో పాల్గొంటే ప్రత్యర్థి శిబిరం నుంచి ఇటువైపు ఫిరాయించే వారి సంఖ్య కూడా అంతే పెరుగుతుందని వివిధ అధ్యయనాల్లో తేలింది[15].

(మాథ్యుబర్రోస్ (గ్రంథకర్త), మారియాస్టెఫన్(ఎడిటర్)ల పుస్తకం "ఈజ్ అథారిటేరియనిజం స్టేజింగ్ ఏ కమ్ బ్యాక్",

వాషింగ్టన్ డి.సి., ది అట్లాంటిక్ కౌన్సిల్, 2015లో ఈ అధ్యాయం ఉంది.)

© 2014 Peter Ackerman and Hardy Merriman

పెద్ద సంఖ్యలో ప్రజలు ఉద్యమంలో పాలుపంచుకోవడం ఎంత ముఖ్యమో చెప్పడానికి 2011 ఈజిప్టు, టునిషియా విప్లవాలను చాలు. వివిధ ప్రజాసమూహాలు ఈ ఉద్యమాలకు విస్తృతమద్దతు ప్రకటించాయి. స్త్రీలు, పురుషులు, ధార్మిక సముదాయాలు, లౌకిక సముదాయాలు, యువకులు, మధ్యవయస్కులు, వృద్ధులు, కింది తరగతి, మధ్యతరగతి ప్రజలు, గ్రామీణ, పట్టణ ప్రజానీకం అందరూ ఉద్యమంలో కదం కలిపి నడిచారు. దీనికి విరుద్ధంగా 1989 చైనా విద్యార్థి తిరుగుబాటులో, 2009 గ్రీన్ మూమెంటులోను లక్షలాది మంది పాల్గొన్నారు. పతాకశీర్షికల్లో వార్తలు వచ్చాయి. కాని ఈ రెండు ఉద్యమాలు లక్ష్యాలను సాధించలేకపోయాయి. ఎందుకంటే, విస్తృతస్థాయిలో ప్రజలు, వివిధ సముదాయాలు ఇందులో పాల్గొనడం జరగలేదు.

ఈ చెక్ లిస్టులో మొదట చెప్పిన మూడు అంశాలు పటిష్టంగా ఉండడం వల్ల ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొవడం కూడా సాధ్యపడుతుంది. ఒక ఉమ్మడి ఆశయం అనేది అందరినీ కలుపుతుంది. ప్రజా సమీకరణకు తోడ్పడుతుంది. కార్యనిర్వాహక పథకరచన వల్ల ఆత్మస్థయిర్యం పెరుగుతుంది. ప్రజల్లో వివిధ స్థాయిలో రిస్కును తట్టుకునే సామర్థ్యానికి, అందుబాటులో ఉన్న సమయానికి, ఉద్యమం కోసం త్యాగాలు చేసే స్ఫూర్తికి అనుగుణంగా ఎత్తుగడలకు అవకాశం కల్పిస్తుంది. ఒక చక్కని వ్యూహం ఉన్నప్పుడు పేదలు, సంపన్నులు, యువకులు, వృద్ధులు, అన్ని వయసుల వారు, అన్ని తరగతుల ప్రజల్లో ప్రతి ఒక్కరు తమకు తగిన పని, చిన్నదైనా, పెద్దదైనా ఉద్యమం కోసం చేసే అవకాశం లభిస్తుంది. అహింసాయుత క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరు పాలుపంచుకునే అవకాశం ఇస్తుంది. (సాయుధ పోరాటంలో కేవలం శారీరకంగా దృఢమైన వారు మాత్రమే ఏమైనా చేయగలరు). అలాగే అహింసాయుత పద్ధతులు సమాజంలోని అన్ని వర్గాల వారికి సముచితంగా, తగినవిగా కనబడతాయి. అందరి మద్దతు సాధించేలా ఉంటాయి.

## 5 . అణిచివేత ప్రభావం సన్నగిల్లడం, బెడిసి కొట్టడం

నిరంకుశ వ్యవస్థ చేతిలో ఉన్న పదునైన ఆయుధం అణిచివేతలకు పూనుకునే బలం. సమర్థవంతంగా నడిచే ఉద్యమం ఈ అణిచివేతల ప్రభావం సన్నగిల్లేలా చేయడమెలాగో నేర్చుకుంటుంది. అలాగే అణిచివేతకు వ్యవస్థ భారీ మూల్యం చెల్లించేలా చేస్తుంది. ఇలా చేసే ఒక పద్ధతేమంటే, ఖచ్చితమైన రిస్క్ అంచనాలతో ఎలాంటి రిస్కు తీసుకోవాలో ఎంచుకోవడం. ఎందుకంటే అన్ని ఎత్తుగడల్లోను రిస్కు ఒకేలా ఉండదు. కేంద్రీకృత చర్యలు అంటే భారీ ప్రదర్శనల సందర్భంగా రిస్కు ఎక్కువ ఉండొచ్చు. వికేంద్రీకృత చర్యలు అంటే వస్తు బహిష్కరణ, ఇంట ఉండే రూపంలో చేసే స్ట్రయికులు, స్కూళ్ళ నుంచి సిక్ లీవులు, బహిరంగ ప్రదేశాల్లో చిన్న చిన్న చిహ్నాలను ప్రదర్శించడం వంటి ఎత్తుగడలపై అణిచివేతకు పూనుకోవడం వ్యవస్థకు కష్టమవుతుంది. ఎందుకంటే, ఇలాంటి ఎత్తుగడల్లో ఎవరు పాలుపంచుకున్నారో (ఉదాహరణకు వస్తు బహిష్కరణ) తేల్చడం తేలిక కాదు. ఒక వ్యక్తిని చూసి అతను ఫలానా వస్తువును బహిష్కరించాడని చెప్పడం కుదరదు కదా. అలాగే ఇలాంటి చర్యల్లో పాలుపంచుకున్నవారిపై ఆరోపణలు చేయడం కూడా కుదరదు. సెలవులు పెట్టి ఇంట కూర్చుని స్ట్రయిక్ చేసేవారిని, సిక్ లీవులు పెట్టిన వారిని ఏం చేయగలరు. వారిపై చర్యలకు పోలీసులు ఇంటింటికి తిరగాలి. నిజంగానే జబ్బుపడ్డానని వాదించవచ్చు. అవసరముండి సెలవు పెట్టానని వాదించవచ్చు.

చీలీలో 1983లో అగస్టో పినోషెట్ నియంతృత్వాన్ని వ్యతిరేకించిన అసమ్మతి వాదులు నిరంకుశ అణిచివేతను తప్పించుకోడానికి కొత్త పద్ధతి కనిపెట్టవలసి వచ్చింది. దశాబ్ద కాలం పాటు సామూహిక నిర్బంధాలు, మరణశిక్షలు, చిత్రహింసలు, ఆచూకి తెలియకపోవడం వంటి అణిచివేతలతో ప్రజలను భయభీతులకు గురిచేయడం జరిగింది. ప్రజలు సంఘటితం కావాలంటే భయపడే వాతావరణం ఏర్పడింది. ఏప్రిల్ నెలలో రాగి గనుల్లో కార్మికులు శాంటియాగో బయట స్ట్రయిక్ పిలుపు ఇచ్చారు. కాని గనులను చుట్టుముట్టడానికి పినోషెడ్ సైన్యాన్ని పంపించి రక్తపాతం జరిగే వాతావరణంతో

(మాథ్యుబర్రోస్ (గ్రంథకర్త), మారియాస్టెఫన్(ఎడిటర్)ల పుస్తకం "ఈజ్ అథారిటేరియనిజం స్టేజింగ్ ఏ కమ్ బ్యాక్",

వాషింగ్టన్ డి.సి., ది అట్లాంటిక్ కౌన్సిల్, 2015లో ఈ అధ్యాయం ఉంది.) 

బెదిరించాడు. స్ట్రయిక్ ప్రారంభం కాకముందే సైన్యం గనులను చుట్టుముట్టింది. అలాంటి భయానకమైన అణిచివేతలో కార్మిక నాయకులు స్ట్రయిక్ విరమించే పిలుపు ఇచ్చారు. దానికి బదులు జాతీయస్థాయిలో ప్రతిఘటన దినం జరపాలని పిలుపునిచ్చారు. ఆ రోజు వ్యవస్థను వ్యతిరేకించేవారెవరైనా సరే చాలా నెమ్మదిగా పనిచేస్తారు. సాయంత్రం 8గం.లకు పనిఆపేస్తారు[16]. ఈ చర్యల్లో పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఆ తర్వాత ప్రతినెల ఇలాంటి ప్రతిఘటన పిలుపులు మామూలయ్యాయి. భయభీతుల పొరలను చీల్చి చెండాడిన మొదటి చర్య ఇది. పినోషెట్ పరిపాలనకు మూలస్తంభం ఇదే. ఈ చర్యల్లో పాల్గొన్న వారికి రిస్కు కూడా తక్కువే. ఈ చర్యల్లో పాల్గొన్నవారిపై అణిచివేతకు కూడా అవకాశం లేదు. ఇలాంటి విస్తృతస్థాయిలో వికేంద్రీకృత చర్యలకు ఎలా జవాబీయాలో పినోషెట్ సైన్యానికి అర్థం కాలేదు.

అణిచివతే ప్రభావం తగ్గించడంలో మరో పద్ధతి ఏమంటే, అణిచివేతకు భారీ మూల్యం చెల్లించుకునేలా చేయడం. అణిచివేత బెడిసికొట్టే వాతావరణం ఏర్పడేలా చేయడం. ఇలా చేయడానికి ప్రజల కష్టాలను సమస్యలను రాజకీయేతర పద్ధతిలో ప్రజల ముందు పెట్టడం. ప్రదర్శన కారులు తాగునీటి కోసం డిమాండ్ చేయడం, కాలనీల్లో భద్రత సమస్య గురించి గొంతెత్తడం వంటివి చేయడం. వ్యవస్థను మార్చాలన్న డిమాండ్ కాదిది. అలాగే నాయకత్వంలో వారసత్వ శ్రేణులను స్పష్టంగా నిర్వచించడం, ఉద్యమంలో పాల్గొనేవారికి, దేశంలోను, అంతర్జాతీయంగా సంఘీభావం కలిగిన వారికి మధ్య స్పష్టమైన దూరాన్ని కొనసాగించడం వంటి చర్యల వల్ల అణిచివేత బెడిసికొట్టే వాతావరణం ఏర్పడేలా చేయవచ్చు. ఉదాహరణకు 2010లో ఈజిప్టుకు చెందిన బ్లాగర్ ఖాలిద్ సయీద్ అవినీతిని బట్టబయలు చేస్తున్నందుకు భద్రతా దళాలు ఒక ఇంటర్నెట్ కేఫ్ నుంచి అతన్ని బయటకు లాగి కొట్టి చంపేసినప్పుడు, అసమ్మతిస్వరం వినిపించే ఫేస్ బుక్ గ్రూపు "వి ఆర్ ఆల్ ఖాలిద్ సయీద్" ఈ చర్యను తీవ్రంగా నిరసిస్తూ ఈజిప్టు ప్రభుత్వ ధోరణిని

ఎండగట్టింది. ఈజిప్టు సాధారణ ప్రజల్లో చాలా మంది ఖాలిద్ సయీద్ ఆలోచనలతో ఏకీభవించేవారన్నది ప్రభుత్వానికి స్పష్టమయ్యింది. ఈ అణిచివేత చర్య బెడిసికొట్టింది.

## 6 . ప్రత్యర్థి శిబిరం నుంచి ఫిరాయింపులు పెరగడం

ప్రజా ప్రతిఘటన బలపడుతున్న క్రమంలో ఫిరాయింపులను ప్రోత్సహించే వాతావరణం ఏర్పడుతుంది. ప్రత్యర్థికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మద్దతిచ్చేవారు మనసు మార్చుకుని ఉద్యమ సానుభూతిపరులుగా మారడం మొదలవుతుంది. ఉదాహరణకు ప్రభుత్వంలో ఉన్న సంస్కరణ వాదులు, అతివాదుల మధ్య బాహాటంగానే వాదోపవాదాలు మొదలవుతాయి. వ్యవహారాలపై నియంత్రణ కోసం పోటీపడతారు. ఆర్థిక కారణాల వల్ల ఉద్యమం డిమాండ్లలో కొన్నింటికైనా సర్దుబాటు చేసి సాధారణ పరిస్థితి నెలకొల్పాలని రాజ్యం భావించే వాతావరణం ఏర్పడుతుంది. వ్యవస్థలో పనిచేసే వారు అంటే సైనికులు, పోలీసులు, ఉద్యోగులు తదితరులు కూడా సానుభూతిపరులుగా మారవచ్చు. ఉద్యమం డిమాండ్ల పట్ల వారిలోను సానుభూతి కలగవచ్చు. వ్యవస్థ పట్ల వారిలోను ఏహ్యాభావం జనించవచ్చు. లేదా ప్రజా ప్రతిఘటనలో వారి బంధువులు, మిత్రులు ఉండడం కారణం కావచ్చు. చివరకు వ్యవస్థ పట్ల సానుభూతి కలిగిన ఉన్నతవర్గంలో కూడా వ్యవస్థ కొనసాగుతుందా అన్న సందేహంలో పడిపోతారు. తటస్థంగా మారిపోతారు. ఆ విధంగా ఒకవేళ ఉద్యమం విజయం సాధిస్తే చరిత్రలో రాంగ్ సైడ్ ఉండే రిస్కు లేకుండా చూసుకుంటారు.

ఉక్రేయిన్లో 2004 ఆరంజ్ విప్లవంలో అసమ్మతి వాదులు ఉద్దేశ్యపూర్వకంగా భద్రతాదళాలతో కమ్యునికేషన్ లైన్లు తెరిచి ఉండాలని కోరుకున్నారు. మిలిటరీ కి చెందిన రిటైర్డు అధికారులను మధ్యవర్తులుగా మార్చుకుని[17] ఈ ఎత్తుగడ అమలు చేశారు. కాలక్రమేణా వారి పట్ల వ్యతిరేకత కలిగిన భద్రతాదళాల్లోను వారి వాదన సముచితమైనదని, వారి డిమాండ్లు సముచితమని, అహింసాయుత పోరాటమని

నమ్మడం ప్రారంభమైంది. ప్రజాసేవ కార్యక్రమాలకు భద్రతా దళాలను పిలవడం, సోదరభావాలు పెంచడం ద్వారా సాంఘీకరణను ప్రోత్సహించడం, నినాదాలు, చర్యలు (అల్లర్లను అదుపు చేసే పోలీసులకు గులాబులు ఇవ్వడం వంటివి) వాటితో పాటు వ్యవస్థలోని అవినీతిని బట్టబయలు చేయడం ద్వారా చివరకు వారి విశ్వాసాన్ని చూరగొన్నారు. ఆ తర్వాత వ్యవస్థ అణిచివేతలకు పాల్పడే పరిస్థితులు వచ్చినప్పుడు ఉక్రేయిన్ సైనికులు, పోలీసుల్లో చాలా మంది తటస్థంగా ఉండిపోయారు. సెర్బియాలోను మిలోసెవిక్ ను గద్దెదించడంలోను ఇలాంటి వ్యూహాలే అమలు చేశారు. భద్రతాదళాలు బాహాటంగా తిరుగుబాటులోకి రాకపోయినా, తమకు అందిన ఆదేశాలపై అమలు చేయకుండా మౌనం వహించాయి. అక్టోబర్ 5వ తేదీ ఓప్టార్ విప్లవంలోను బెల్గ్రేడ్ ప్రజాసమూహాలపై రసాయన పదార్థాలను హెలికాప్టర్ల ద్వారా జారవిడిచి వారిని చెల్లచెదురు చేయవలసిన పోలీసు అధికారి ఆ ఆదేశాలను అమలు చేయడానికి నిరాకరించాడు. తనకు క్రింద ప్రజలు స్పష్టంగా కనిపించడం లేదని, వాతవరణం స్పష్టంగా లేదని అన్నాడు. నిజానికి అది చక్కని ఎండ కాసిన రోజు. ఆ తర్వాత అతను మాట్లాడుతూ ఆ ఆదేశాలను తాను అమలు చేయలేకపోయానని, క్రింద ఉన్న ఉద్యమకారుల్లో తన బంధువులు, కుటుంబ సభ్యులు కూడా ఉండొచ్చని అన్నాడు[18]

ఈ ఫిరాయింపులనేవి అసమ్మతివాదులు ఉద్యమం పట్ల సానుభూతితో చేసినా లేక స్వంత ప్రయోజనాల కోసం చేసినా కాని దీర్ఘకాలిక ప్రజాప్రతిఘటనలో ఇవి తప్పనిసరి ఫలితాలుగా ముందుకు వస్తాయి. మనం ఇంతకు ముందు మాట్లాడుకున్న చెక్ లిస్టుకు సంబంధించి రెండు ధోరణుల మాదిరిగానే ఈ ఫిరాయింపులు కూడా ఉద్యమంలోని సమైక్యత, పథకరచన, అహింసాయుత క్రమశిక్షణల ప్రభావం వల్లనే జరుగుతాయి. విభిన్న సముదాయాలు ఉద్యమంలో పాల్గొనడం వల్ల ప్రత్యర్థి శిబిరం నుంచి ఫిరాయింపులు పెరుగుతాయని పరిశోధనల్లో తెలిసింది. సమైక్యత, పథకరచన, అహింసాయుత క్రమశిక్షణ వీటన్నింటి వల్ల వివిధ జనసముదాయాలు ఉద్యమానికి దగ్గరవుతాయి. ఉద్యమంలో

పాల్గొంటాయి. మరీ ముఖ్యంగా అహింసాయుత క్రమశిక్షణ వల్ల ప్రత్యర్థి శిబిరం నుంచి ఫిరాయింపులకు అవకాశాలు పెరుగుతాయి. ఉద్యమం అహింసాత్మకంగా ఉన్నంత కాలం, హింసాత్మక ప్రతిచర్యలకు దూరంగా ఉన్నంత కాలం (సిరియాలో 2011లో జరిగిన విషాద పరిణామమిదే) ఉద్యమం పోరాటం కొనసాగించడానికి బతికే ఉంటుంది. ప్రత్యర్థి శిబిరం నుంచి ఫిరాయింపులకు అవకాశాలు పెరుగుతూనే ఉంటాయి. ఒక నిరంకుశ వ్యవస్థలో విధేయత బలహీనపడిన వాళ్ళు ఫిరాయించే ప్రమాదం నిరంకుశ వ్యవస్థ నిర్మాణాన్ని కుప్పకూల్చే పెద్ద ప్రమాదంగా మారుతుంది.

## బయటి శక్తుల ప్రభావం

ఈ చెక్ లిస్టు కేవలం అసమ్మతి వాదులకు ఉపయోగపడే మార్గదర్శి మాత్రమే కాదు, ఉద్యమానికి బయట ఉన్న అనేకవర్గాలు కూడా ఉద్యమానికి సంబంధించి తమ వ్యవహారశైలిని మెరుగు పరచుకోడానికి కూడా ఉపయోగపడుతుంది.

ఉదాహరణకు ఈ చెక్ లిస్టు జర్నలిస్టులకు కూడా ఉపయోగపడుతుంది. ప్రజా ప్రతిఘటన ఉద్యమాల వార్తలను మెరుగైన కోణంలో రిపోర్టు చేయడానికి సహకరిస్తుంది. ఒక ప్రజా పోరాటంలో ఏం జరుగుతుందన్న లోతయిన విశ్లేషణ కావాలనుకున్నప్పుడు జర్నలిస్టులకు అవసరమైన మార్గదర్శనం లభిస్తుంది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో 2014లో పెట్రోల్ బాంబు దాడికి మండుతున్న టార్గెట్ చూసి జర్నలిస్టు ఉద్యమం ఏ దిశలో పోతుందో అంచనా వేయగలడు. హింస మరింత పెరిగితే ఉద్యమంలో గతిశీల శక్తుల ప్రాభవం తగ్గుతుందన్నది గ్రహిస్తాడు. కాని, ఉద్యమంలో సమైక్యత ఎలా ఉందన్నది తెలుసుకోవడం, పథకరచన ఎలా ఉందన్నది తెలుసుకోవడం, అహింసాయుత క్రమశిక్షణను దెబ్బతీసే కారణాలను గ్రహించడం, ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందన్నది గ్రహించడం, ఉద్యమంపై అణిచివేతల ప్రభావం తగ్గుతుందన్నది తెలుసుకోవడం, భద్రతాదళాలు తమకు అందిన ఆదేశాలను పాటిస్తున్నాయా లేదా

అన్నది గ్రహించడం, ఫిరాయింపుల పరిస్థితి వగైరా సమాచారం లోతయిన విశ్లేషణకు అవసరమైన పరికరాలు అందిస్తుంది. దీంతో పాటు వాణిజ్యవర్గాల మద్దతు ఎలా కోల్పోయారన్న అవగాహన కూడా వస్తే మరీ మంచిది. ఉక్రెయిన్ అధ్యక్షుడు యనుకోవిచ్ దేశం వదిలి ఎందుకు పారిపోయాడో అర్థమవుతుంది. అత్యంత అమానుషంగా అణిచివేతకు పాల్పడిన తర్వాత అది బెడిసికొట్టిన కొన్ని గంటల్లోనే పారిపోక తప్పలేదు. పరిస్థితులను నిశితంగా గమనిస్తే ఈ పరిణామాన్ని సూచించే అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి.

సిరియాలో అసద్ పరిపాలనపై విజయం సాధించడానికి ఉద్యమకారులు కనీసం 2011 చివరిలో అయినా ఈ చెక్ లిస్టును దృష్టిలో ఉంచుకుంటే ఫలితాలు వేరుగా ఉండేవి. నిరంతరంగా అసద్ శిబిరం నుంచి ఫిరాయింపులు కొనసాగాయి, కేవలం సున్నీ ముస్లిములే కాదు ఇతరులు కూడా, సైన్యం నుంచి కూడా ఫిరాయింపులు కొనసాగాయి. ఈ పరిణామాలు విజయానికి సూచికలుగా మారవలసింది. అంతేకాదు, వాణిజ్యవర్గం కూడా వ్యవస్థకు మద్దతు మానుకుంది. ఈ నేపథ్యంలో ఫ్రీ సిరియన్ ఆర్మీ 2012లో అసద్ వద్ద మిగిలి ఉన్న సైన్యంతో సాయుధంగా తలపడాలన్న నిర్ణయం ప్రతికూల ఫలితాలిస్తుందని ముందుగానే అంచనా వేయవలసింది.

స్థానిక ప్రజల ఉద్యమాలకు బయటి మద్దతు కూడగట్టడానికి అవసరమైన మార్గదర్శకత్వం విషయంలో ఈ చెక్ లిస్టు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఉదాహరణకు ఈ చెక్ లిస్టులో మొదటి మూడు సామర్థ్యాలు నైపుణ్యాలపై ఆధారపడినవి. వీటిని విస్తృత సమాచార పంపిణీ ద్వారా సాధించవచ్చు. అంతర్జాతీయ మానవహక్కుల ప్రకటన లోని అధికరణ[19] ప్రకారం నియంతలు తన సరిహద్దులకు ఆవల సమాచారం పంపించకుండా అడ్డుకోలేరు. అలాంటి సమాచారాన్ని పంపిణీ చేసే అసమ్మతివాదులను వేధింపులకు గురిచేసే అవకాశం లేదు. ఈ చెక్ లిస్టులోని ఆరు అంశాలు కూడా కొత్త సాంకేతిక పద్ధతులతో కొత్త మార్గాలు వేసే ఆలోచనలను పురికొల్పుతాయి. ఈ కొత్త మార్గాలు పైన చెప్పుకున్న మూడు

సామర్థ్యాలు, మూడు నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాలకు తలుపులు తెరుస్తాయి.

## మన భవిష్యత్తును మార్చే పోరాటాలు, చెక్ లిస్టు లోని అంశాలు:

అహింసాయుత పోరాటాలు నడిచే పరిస్థితులు చాలా సంక్లిష్టమైనవి. పౌర ఉద్యమాల్లో కార్యకర్తలకు అట్టడుగు స్థాయిలో సమన్వయం సాధించవలసిన అవసరం ఉంటుంది. ఆ విధంగా అనేక ఎత్తుగడలను, వ్యూహాలను గెలుపు కోసం అమలు చేయవలసి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమకారులు కొన్ని సందర్భాల్లో అయోమయానికి కూడా గురికావచ్చు. ప్రజల జీవితాలకు సంబంధించి, స్వేచ్ఛలకు సంబంధించి తప్పు నిర్ణయాలు తీసుకునే సహజమైన సంకోచం, భయాల వల్ల తటపటాయింపుకు గురికావచ్చు. నియంతలకు కావలసింది ఈ నిష్క్రియాపరత్వమే. నియంతను గెలవడం అసాధ్యం అనే భ్రమకు ఇది గురిచేస్తుంది.

ఇలాంటి అయోమయావస్థ నుంచి ఉద్యమకారులు బయటపడడానికి ఈ చెక్ లిస్టుకు సంబంధించిన అవగాహన తోడ్పడుతుంది. ప్రజా ఉద్యమాలలో ఉండే అనేక సంక్లిష్టపరిస్థితుల నేపథ్యంలో నిరంకుశత్వాన్ని నిర్మూలించడానికి ఒక చెక్ లిస్టు ప్రతిపాదించడం సమస్యను తక్కువ చేయడమని కొందరు వాదించవచ్చు. భవిష్యత్ పోరాటాలకు సంబంధించి కీలకమైన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను సమీక్షించాలంటే ఆ కాలానికి, ఆ ప్రాంతానికి సంబంధించిన వివిధ ప్రత్యేకతల గురించి లోతయిన పరిజ్ఞానం అవసరమని కూడా వాదిస్తారు.

అయితే, ఒక పరిస్థితికి సంబంధించిన ప్రత్యేక కారణాలను, అంశాలను పక్కన పెట్టాలని ఈ చెక్ లిస్టు చెప్పడం లేదు. ఆ కారణాలు, అంశాలను అర్థం చేసుకోడానికి, విస్తృత వ్యూహాత్మక పరిధిలో వాటిని అవగాహన చేసుకోడానికి ఉపయోగపడుతుంది. దానివల్ల ప్రజా ఉద్యమాలు ఎలా? ఎందుకు గెలుపు సాధిస్తాయన్నది అర్థం చేసుకోవచ్చు.

అనేక ఇతర సందర్భాల్లో చెక్ లిస్టుల ప్రాముఖ్యాన్ని పరిశోధించిన అతుల్ గవాండే ఇలా రాశారు:

> ”మనం అనుకునే దానికన్నా ఎక్కువగా, అనేక కార్యకలాపాల్లో వైఫల్యాల నుంచి రక్షణ ఇచ్చేవిగా చెక్ లిస్టులు  కనబడుతున్నాయి. అనుభవజ్ఞులకు కూడా ఇవి ఉపయోగపడతాయి. చెక్ లిస్టులు ఒకవిధమైన గుర్తింపు వలలా పనిచేస్తాయి. మనందరిలో సహజంగానే ఉండే మేధోపరమైన లోపాలను – జ్ఞాపకశక్తికి సంబంధించిన లోపాలు, శ్రద్ధకు సంబంధించిన లోపాలు, క్షుణ్ణంగా పరిశీలించడానికి సంబంధించిన లోపాలను అవి గుర్తిస్తాయి... 19
>
> అత్యంత సంక్లిష్టమైన పరిస్థితుల్లో, అనూహ్యమైన నిరంకుశ వ్యవస్థ వ్యవహారశైలిలో, ఒక వ్యక్తికి ఉన్న అవగాహన, పరిజ్ఞానం కన్నా ఎక్కువ అవగాహన అవసరమైన పరిస్థితుల్లో, సరయిన చెక్ లిస్టులు ఉన్నట్లయితే కీలకమైన అంశాల పట్ల నిర్లక్ష్యం లేకుండా ఉపయోగపడతాయి. ఉద్యమంలోని వ్యక్తులు ఒకరితో ఒకరు మాట్లాడి, సమన్వయంతో, సరికొత్త పరిస్థితిని నిర్వహించేలా, అనూహ్యమైన పరిణామాలను తట్టుకునేలా తీర్చిదిద్దుతాయి[20]

నియంత గెలుస్తాడా? ఉద్యమకారులు గెలుస్తారా? ఎవరు గెలుస్తారని చెప్పడానికి ఈ చెక్ లిస్టులు సూచికలు కావు. కాని ప్రజలు స్వేచ్ఛ కోసం చేసే డిమాండ్, పోరాటం నిరంకుశ వ్యవస్థ విధించిన అవరోధాలను ఎలా అధిగమిస్తుందో అర్థం చేసుకోడానికి ఈ చెక్ లిస్టులు నిరంతరం ఉపయోగపడే సూచికలుగా పనిచేస్తాయి.

# ఫుట్ నోట్స్:

1 . Based on research by Erica Chenoweth and Maria Stephan, who identify 105 civil resistance campaigns seeking a change of government in countries and territories around the world between 1900---2006.
Chenoweth, Erica, and Maria Stephan. 2011. Why Civil Resistance Works: The Strategic Logic of Nonviolent Conflict. New York: Columbia University Press. p. 6
NAVCO 1.1 data available at:
http://www.du.edu/korbel/sie/research/chenow_navco_data.html

2 . Based on 67 transitions to democracy analyzed between 1972---2005 in the research study How Freedom is Won: From Civic Resistance to Durable Democracy. The authors find that:
"The force of civic resistance was a key factor in driving 50 of 67 transitions, or over 70 percent of countries where transitions began as dictatorial systems fell and/or new states arose from the disintegration of multinational states. Of the 50 countries where civic resistance was a key strategy (i.e., either countries in which there were transitions driven by civic forces or countries where there were mixed transitions involving significant input from both civic forces and powerholders), none were Free countries, 25 were Partly Free countries, and 25 were Not Free countries. Today [in 2005], years after the transition 32 of these countries are Free, 14 are Partly Free, and only 4 are Not Free."
Ackerman, Peter, and Adrian Karatnycky. 2005. How Freedom is Won: From Civic Resistance to Durable Democracy. Washington, DC: Freedom House. Pp. 6---7

3. Marchant, Eleanor, Adrian Karatnycky, Arch Puddington, and Christopher Walter. 2008. Enabling Environments for Civic Movements and the Dynamics of Democratic Transition. Freedom House special report. July 18. p. 1
4 . Ibid. p. 1

5 . Chenoweth, Erica, and Maria Stephan. 2011. Why Civil Resistance Works: The Strategic Logic of Nonviolent Conflict. New York: Columbia University Press. p. 6

6 . Ibid. p. 9

7 . Ibid. p. 68

8 . Ibid. p. 9

9 . Chenoweth, Erica. 2014 Trends in Civil Resistance and Authoritarian Responses. The Atlantic Council Future of Authoritarianism Project. April 15.

10. Chenoweth, Erica, and Maria Stephan. 2011. Why Civil Resistance Works: The Strategic Logic of Nonviolent Conflict. New York: Columbia University Press. p. 66

11. Thomas C. Schelling. 1968. "Some Questions on Civilian Defence," in Adam Roberts, ed., Civilian Resistance as a National Defence: Non---violent Action Against Aggression. Harrisburg, PA: Stackpole Books. p. 304.
12. Ackerman, Peter and Jack DuVall. 2000. A Force More Powerful: A Century of Nonviolent Conflict. London: St. Martin's Press/Palgrave Macmillan. pp. 113---174

13. Chenoweth, Erica, and Maria Stephan. 2011. Why Civil Resistance Works: The Strategic Logic of Nonviolent Conflict. New York: Columbia University Press. Pp. 30---61

14. Ibid. pp. 30---61

15. Ibid. pp. 46---49

16. A Force More Powerful. Dir. Steve York. York Zimmerman. 2000. Film.

17. Binnendijk, Anika Locke, and Ivan Marovic. 2006. Power and Persuasion: Nonviolent Strategies to Influence State Security Forces in Serbia (2000) and Ukraine (2004). Communist and Post---Communist Studies 39, no. 3 (September). pp. 411---429.

18. Interview with Nebojsa Covic, Vecernje Novosti, Oct. 2, 2010.

19. Gawande, Atul. 2009. The Checklist Manifesto: How to Get Things Right. New York: Picador. p. 47

20. Ibid. p. 79